


**నిరంతరంగా రేషన్‌కార్డులు ఇస్తాం : మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి**


ప్రజాపక్షం

జిల్లా అనుబంధం

నల్లగొండ సూర్యాపేట యాదాద్రి

సోమవారం | 20 జనవరి, 2025 | పేజీలు : 6


# రేషన్ కార్డుల జారీ నిరంతర ప్రక్రియ

### అర్హులైన వారందరికీ రేషన్ కార్డులు ఇస్తాం
### యాదాద్రిభువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంత రావు



**ప్రజాపక్షం/యాదాద్రి :** అర్హులైన లబ్ధిదారులకు రేషన్ కార్డు అందజేయడం జరుగుతుందని, రేషన్ కార్డుల జారీ నిరంతర ప్రక్రియ అని యాదాద్రిభువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంత రావు ఒక ప్రకటనలో తెలిపారు. రేషన్ కార్డు జారీకి సంబంధించి అర్హత ఉన్న చివరి వ్యక్తి వరకు కార్డులు అందజేయడం జరుగుతుందన్నారు. దరఖాస్తు చేసుకున్న ప్రతి అర్హుడికి పథకాలు అందజేయడం జరుగుతుందని రాలేదని ఎవరు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని అన్నారు. గ్రామ సభల్లో, వార్డుల్లో, ప్రజాపాలన సేవా కేంద్రాల్లో దరఖాస్తులు చేసుకున్న వాటిని పరిశీలించి అర్హులకు రేషన్ కార్డులు జారీ చేస్తామని తెలిపారు. ఇప్పుడు కొత్త రేషన్ కార్డుల జాబితాలో పేర్లు లేని వారు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని ప్రజాపాలనలో ఇచ్చిన దరఖాస్తులను కూడా పరిగణలోకి తీసుకుంటామని తెలిపారు. కుటుంబంలో విభజన అయినవారు కొత్త కార్డు కోసం చేసుకున్న దరఖాస్తును కూడా పరిశీలిస్తామన్నారు. గతంలో పెండింగ్ ఉన్న దరఖాస్తులను కూడా పరిశీలిస్తామని అన్నారు. ఇదివరకు ఎప్పుడూ దరఖాస్తు సమర్పించకపోయినా నెల 21 నుండి 24 వరకు నిర్వహించే గ్రామ సభల్లో కూడా దరఖాస్తులు తీసుకోవడం జరుగుతుందన్నారు. దారిద్ర రేఖకు దిగువన ఉన్నవారికి ఈ పథకం వర్తిస్తుందని తెలిపారు.

**పథకాల లబ్ధిదారుల, రేషన్ కార్డుల అర్హుల ఎంపిక పారదర్శకంగా ఉండాలి**

**ప్రజాపక్షం/భూదాన్ పోచంపల్లి :** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఈ జనవరి 26న అమలు చేయనున్న నాలుగు హామీల అమలులో భాగంగా పథకాల లబ్ధిదారుల ఎంపిక పారదర్శకంగా ఉండాలని యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతరావు స్పష్టం చేశారు. ఆదివారం లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియలో భాగంగా మండల పరిషత్ అధికారి ఆర్.భాస్కర్ ఆధ్వర్యంలో మండల వ్యాప్తంగా జరుగుతున్న లబ్ధిదారుల ఎంపిక పరిశీలన కార్యక్రమంలో దేశ్ ముఖి గ్రామంలో ఆయన పాల్గొని తనిఖీ చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో శేఖర్ రెడ్డి, డిపిఓ, డిసిఎస్ఓ, ఇంచార్జి ఎంఆర్ఓ నాగేశ్వర రావు, రెవెన్యూ ఇన్స్పెక్టర్స్ వెంకటరెడ్డి, నరసింహారెడ్డి, గ్రామపంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

**అర్హత కలిగిన ప్రతి కుటుంబం గ్రామసభలో దరఖాస్తు చేసుకోవాలి**

**ప్రజాపక్షం/సంస్థాన్ నారాయణపురం :** అర్హత కలిగిన ప్రతి ఒక్కరూ గ్రామ సభలలో రేషన్ కార్డు కోసం దరఖాస్తు చేసుకోవాలని జిల్లా కలెక్టర్ హనుమంతరావు సూచించారు. ప్రస్తుతం జరుగుతున్న రేషన్ కార్డు సర్వేలో తమ పేరు లేని వారు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని అర్హత ఉన్న ప్రతి ఒక్కరికి పథకాలు అందించాలని లక్ష్యంతో సర్వే చేస్తున్నట్లు తెలిపారు. నారాయణపురం మండలం కోతులాపురం గ్రామంలో రైతు భరోసా సర్వేను ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. రైతు భరోసా సర్వే చేపడుతున్న అధికారుల నుండి ఆయన వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఆయన వెంట చౌటుప్పల్ ఆర్డీవో వి.శేఖర్ రెడ్డి, మండల స్పెషల్ ఆఫీసర్ బి.జయశ్రీ, తహసిల్దార్ ఎం.కృష్ణ, ఎంపీడీవో ప్రమోద్ కుమార్, ఎంపీఓ నరసింహారావు, ఆర్ఐ పాండు, సర్వే సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి మండలంలో ఉచిత కంటి వైద్య శిబిరం

### మెగా ఉచిత కంటి వైద్య శిబిరం ప్రారంభించిన కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి దంపతులు



**ప్రజాపక్షం/మునుగోడు:** మునుగోడు నియోజకవర్గంలో ఉన్న ఏడు మండలాల ప్రజలకు ఒక్కొక్క నెల చొప్పున ఉచిత మెగా కంటి వైద్య శిబిరం ఏర్పాటు చేయిస్తానని మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి అన్నారు.ఆదివారం మునుగోడు నియోజకవర్గ వ్యాప్తంగా కంటి సమస్యలతో బాధపడుతున్న ప్రతి ఒక్కరికి ఉచితంగా వైద్యం అందించి కనుచూపు మెరుగయ్యేలా లక్ష్యంగా కోమటిరెడ్డి సుశీలమ్మ ఫౌండేషన్ ఆధ్వర్యంలో శంకర కంటి ఆసుపత్రి, ఫౌండేషన్ సౌజన్యంతో మునుగోడు పట్టణంలోని కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి క్యాంపు కార్యాలయంలో ఉచిత మెగా కంటి వైద్య శిబిరం నిర్వహించారు ఈ వైద్య శిబిరాన్ని ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ఆయన సతీమణి కోమటిరెడ్డి లక్ష్మితో కలిసి రిబ్బన్ కట్ చేసి జ్యోతి వెలిగించి ఉచిత కంటి వైద్య శిబిరాన్ని ప్రారంభించారు ఈ సందర్భంగా మాట్లాడుతూ మునుగోడు నియోజకవర్గం ఫ్లోరైడ్ పీడిత నియోజకవర్గమని ఫ్లోరైడ్ తోపాటు కంటి సమస్యలు ఎక్కువని కంటి సమస్య వల్ల సొంత పని చేసుకోలేక ఇక్కడ ప్రజల కృంగిపోతున్నారని అటువంటి వారికి ఉచితంగా వైద్యం అందించి ఉచితంగా ఆపరేషన్లు చేయించి కనుచూపు మెరుగయ్యేంతవరకు విడతల వారీగా డాక్టర్లతో సమీక్ష చేయించి మందులు పంపిణీ చేస్తామని హామీ ఇచ్చారు. ఉచిత మెగా కంటి వైద్య శిబిరాలలో 1000 నుండి 1200 మంది వరకు ఈ శిబిరంలో వైద్యం చేయించుకునేల ఏర్పాటు చేశామన్నారు.

### నేడు నల్లగొండ నియోజకవర్గంలో


# మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి పర్యటన



**ప్రజాపక్షం/ నల్లగొండ టౌన్:** మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి నేడు కనగల్, తిప్పర్తి, నల్లగొండ మండలాల్లో వివిధ అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపనలు చేసి పలు ప్రారంభోత్సవ కార్యక్రమాల్లో పాల్గొననున్నారు. ఉదయం 07.30 గంటలకు హైదరాబాద్ నుంచి బయలుదేరి ఉ. 9.45 గంటలకు నల్గొండ జిల్లా కనగల్ మండలం దర్వేశిపురం గ్రామానికి చేరుకుంటారు, అదే విధంగా దర్వేశిపురం గ్రామంలో కొత్తగా ఎన్నికైన శ్రీ రేణుక ఎల్లమ్మ దేవాలయ కమిటీ చేత ప్రమాణస్వీకారం చేయిస్తారు. అనంతరం కనగల్ మండల కేంద్రంలో జంక్షన్ అభివృద్ధి పనులను పరిశీలిస్తారు. అదేవిధంగా 14 కోట్ల రూపాయలతో నిర్మిస్తున్న కనగల్‌తిమ్మన్నగూడెం రహదారి పనులకు తిమ్మన్నగూడెం గ్రామంలో శంకుస్థాపన చేస్తారు. ఆ తర్వాత తిప్పర్తి మండలం పజ్జూర్ గ్రామం చేరుకొని గ్రామంలో నిర్మిస్తున్న ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం గొడౌన్ భవనాన్ని ప్రారంభిస్తారు. అదేవిధంగా పజ్జూర్ గ్రామంలోనే కొత్తగా నిర్మించిన ప్రాథమిక ఆరోగ్య ఉకేంద్ర భవన నిర్మాణాన్ని ప్రారంభిస్తారు. అనంతరం తిప్పర్తి మండల కేంద్రానికి చేరుకొని నూతనంగా నిర్మించ తలపెట్టిన గ్రామపంచాయతీ భవనానికి భూమిపూజ చేయడంతో పాటు తిప్పర్తిలో డీసీసీబీ బ్యాంకు నూతన బ్రాంచ్ ను ప్రారంభిస్తారు. అదేవిధంగా జంక్షన్ అభివృద్ధి పనులను పరిశీలించడంతో పాటు నూతనంగా నిర్మించతలపెట్టిన ప్రభుత్వ జూనియర్ కాలేజీ భవన నిర్మాణానికి స్థల పరిశీలన చేస్తారు.తర్వాత 4 గంలకు నల్లగొండ పట్టణం చేరుకొని వివిధ కార్యక్రమాల్లో పాల్గొని అనంతరం హైదరాబాద్ కు బయలుదేరుతారు.

## కాంగ్రెస్‌పార్టీలో చేరికలు

**ప్రజాపక్షం/దేవరకొండ:** దేవరకొండ మండల పరిధిలోని శేరిపల్లి దుబ్బతండాకు చెందిన బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు, యువకులు కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తొలి ఏడాది కాలంలోనే ప్రజా పాలన, సంక్షేమ పథకాలను చూసి ఆకర్షితులై బిఆర్ఎస్ పార్టీని వీడి ఆదివారం దేవరకొండ ఎంఎల్ఏ నేనావత్ బాలునాయక్ సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. పార్టీలో చేరిన వారికి కాంగ్రెస్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో నల్లగొండ పార్లమెంట్ కో ఆర్డినేటర్ సిరాజ్‌ఖాన్, మాజీ జెడ్పటిసి అరుణసురేష్‌గౌడ్, మాజీ సర్పంచ్ తుల్చ, శంకర్, సీనియర్ నాయకులు పాపానాయక్, కౌన్సిలర్ భూదేవి, గ్రామ నాయకులు, వివిధ సంఘాల నాయకులు పాల్గొన్నారు.





## అనారోగ్యంతో మాజీ ఉపసర్పంచ్ మృతి

**ప్రజాపక్షం/ఆత్మకూర్(యం):** మండలంలోని సింగారం గ్రామానికి చెందిన మాజీ ఉపసర్పంచ్ మందుల రామయ్య అనారోగ్యంతో మృతి చెందారు. సిపిఐ పార్టీ జిల్లా కార్యదర్శి గోద శ్రీరాములు, జిల్లా కార్యవర్గ సభ్యులు ఉప్పుల ముత్యాలు సంతాపం తెలిపి నివాళులర్పించారు. రామయ్య పార్టీకి చేసిన సేవలను గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ బిక్షపతి, పంజాల చంద్రమౌళి, పంజాల ఆంజనేయులు, మల్లేశం, మారుపాక స్వామి తదితరులు పాల్గొన్నారు.

## ఆర్థిక సహాయం



**ప్రజాపక్షం/ఆత్మకూర్ (యం):** మండల కేంద్రంలో ఇటీవల అనారోగ్యంతో గట్టు శ్రీను యొక్క తల్లి గట్టు మల్లమ్మ మృతి చెందగా వారి కుటుంబాన్నీ బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు బీసు చందర్ గౌడ్, మాజీ ఎంపిటిసి యాస కవిత ఇంద్రారెడ్డి పరామర్శించి, కెహెచ్ఆర్ ఫౌండేషన్ అధినేత కొప్పుల హరిదీప్ రెడ్డి సహకారంతో రూ.5000 ఆర్థిక సహాయాన్ని వారి కుటుంబానికి అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆత్మకూరు మాజీ ఎంపిటిసి యాస కవిత ఇంద్రారెడ్డి, బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు బీసు చందర్ గౌడ్, కోరే భిక్షపతి, కోరే వెంకన్న, నాతి రాజు, సోలిపురం పద్మ, అబ్బసాయిలు, గంధమల్ల జగన్, సోలిపురం శ్రీనివాస్ రెడ్డి, హైమద్, గట్టు శేఖర్, ఎలిమినేటి తిరుమల్ రెడ్డి, గంగారపు చంద్రయ్య, గట్టు ఎల్లయ్య, గట్టు శ్రీరాములు పాల్గొన్నారు.

## బిసి రాజ్యాధికార సమితి నియోజకవర్గ కన్వీనర్‌గా కిరణ్

**ప్రజాపక్షం/కొండమల్లేపల్లి :** బిసి రాజ్యాధికార సమితి దేవరకొండ నియోజకవర్గ కన్వీనర్‌గా కర్నె కంటి కిరణ్ ఆదివారం బిసి రాజ్యాధికార సమితి ఉమ్మడి నల్గొండ జిల్లా కన్వీనర్ లింగంపల్లి చిరంజీవి ఆధ్వర్యంలో జరిగిన సమావేశంలో నియామక పత్రాన్ని అందుకున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా కిరణ్ మాట్లాడుతూ జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో బిసిలకు రాజ్యాంగ పరంగా 42 శాతం పోటీ చేసే అవకాశం కోసం కృషి చేస్తానని అన్నారు. బిసిలంతా ఏకమై స్థానిక సంస్థలలో పోటీ చేసే అభ్యర్థుల విజయం కోసం జనాల్లోకి వచ్చి సహకరించాలని కోరారు. ఈకార్యక్రమంలో బిసి రాజ్యాధికార సమితి రాష్ట్ర కార్యదర్శి దాసరాజు జయరాజు, మల్లేష్‌గౌడ్, పరమేష్, నక్క వెంకన్న తదితరులు



# రైతు మహా ధర్నాను విజయవంతం చేయాలి






**ప్రజాపక్షం/ మిర్యాలగూడ:** ఈనెల 21న నల్లగొండ పట్టణంలో నిర్వహించే రైతు మహాధర్నాకు బీఆర్ఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ హాజరవుతున్నందున పార్టీ నాయకులు, కార్యకర్తలు, రైతుల అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని మాజీ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్‌రావు కోరారు. ఆదివారం పట్టణంలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఎన్నికల సమయంలో కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు అనేక హామీలు ఇచ్చి అధికారంలోకి రాగానే వాటిని విస్మరించి రైతులను మోసం చేసిందన్నారు. రైతులకు రైతు భరోసా కింద రూ.15వేలు ఇస్తామని చెప్పి ఇప్పటివరకు అమలు చేయలేదన్నారు. వెంటనే పేదలకు ఇచ్చిన ఆరు గ్యారెంటీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే తిప్పన విజయసింహారెడ్డి, డీసీఎంఎస్ వైస్ ఛైర్మన్ దుర్గంపూడి నారాయణరెడ్డి, రైతుబంధు సమితి జిల్లా మాజీ అధ్యక్షుడు చింతరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, మోసిన్‌అలీ, యడవెల్లి శ్రీనివాస్‌రెడ్డి, ధనావత్ చిట్టిబాబునాయక్, బైరం సంపత్, జొన్నలగడ్డ రంగారెడ్డి, హాతీరాంనాయక్, మగ్దుంపాషా, ఇలియాస్‌ఖాన్, మట్టపల్లి సైదులు తదితరులు పాల్గొన్నారు.

### అధిక సంఖ్యలో పాల్గొనాలి

**ప్రజాపక్షం/బొమ్మలరామారం :** ఈనెల 21వ తేదీన నల్లగొండలో జరిగే రైతు మహా ధర్నాకు బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పాల్గొంటున్నారని కార్యకర్తలు నాయకులు అధిక సంఖ్యలో పాల్గొనాలని బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు వెంకటేష్ గౌడ్ అన్నారు. ఆదివారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. మంగళవారం నుండి జరిగే గ్రామసభల్లో పాల్గొని లబ్ధిదారులకు పథకాలు అమలయ్యేలాగా చూడాలని కోరారు. ఈ కార్యక్రమంలో సింగల్ విండో అధ్యక్షులు గూదె బాల నరసింహ్మా, మండల ప్రధాన కార్యదర్శి కట్ట శ్రీకాంత్ గౌడ్, గ్రామ శాఖ అధ్యక్షులు ఉపేందర్, మాజీ సర్పంచ్ గణేష్ మాజీ ఎంపిటిసి నరసింహ, నాయకులు బోనంకూర మల్లేశం, తొంటా సత్యనారాయణ, శాంతా చారి ప్రదీప్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# ఎస్‌సి వర్గీకరణకు చొరవ తీసుకోవాలి



**ప్రజాపక్షం/చిట్యాలః** రాష్ట్రంలో ఎస్‌సి వర్గీకరణ అమలు అయ్యేలా చొరవ తీసుకోవాలని తెలంగాణ జన సమితి రాష్ట్ర అధ్యక్షులు, ఎంఎల్‌సి ఎం కోదండరాంను ఎంఆర్‌పిఎస్ రాష్ట్ర వర్కింగ్ అధ్యక్షులు చేకూరి గణేష్ అభ్యర్థించారు. నల్లగొండ జిల్లా చిట్యాల మున్సిపాలిటి కేంద్రానికి కోదండరాం ఆదివారం విచ్చేసిన సందర్భంగా ఎంఆర్‌పిఎస్ నాయకులు వర్గీకరణ విషయాన్ని ఆయన దృష్టికి తీసుకువచ్చారు. ఈ విషయం అమలుపై రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిపై ఒత్తిడి తీసుకువచ్చి మాదిగలకు, మాదిగ ఉపకులాలకు న్యాయం చేయాలని కోరారు. ఆయనను కలిసిన వారిలో ఎంఆర్‌పిఎస్ నాయకులు ఏర్పుల రాకేష్, మాచర్ల యాదగిరి పాల్గొన్నారు.

# నూతన ఉత్సాహంతో పనిచేయాలి




**ప్రజాపక్షం/కోదాడ:** మాయ మాటలతో ప్రజలను మోసం చేసి అమలకు నోచుకుని హామీలను ఇచ్చిన అసమర్థ చేతకాని ప్రభుత్వ వైఫల్యాలను బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు ఎప్పటికప్పుడు ఎండగట్టాలని కోదాడ మాజీ ఎంఎల్ఏ బొల్లం మల్లయ్యయాదవ్ అన్నారు. ఆదివారం కోదాడ దుర్గాపురం లోని మాజీ ఎంఎల్ఏ నివాసంలో బిఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు ఎస్‌కె నయీం అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. గులాబీ జెండా కెసిఆర్ నాయకత్వమే తెలంగాణకు శ్రీరామ రక్ష అని, రాష్టంలో భవిష్యత్ ఉన్న పార్టీ బిఆర్ఎస్ పార్టీయేనని అన్నారు. ప్రతి గడప గడపకు బిఆర్ఎస్ కార్యకర్తలు వెళ్లి ప్రభుత్వ సంక్షేమ పథకాలు ఎలా పనిచేస్తున్నాయో వారికి వివరించాలని కోరారు. కాంగ్రెస్ ఏడాది పాలనలో ఏం కోల్పోయామో ప్రజలందరికి తెలిసి వచ్చిందన్నారు. పదేళ్ల కెసిఆర్ పాలనలో దేశంలో ఏ ముఖ్యమంత్రి చేయని అభివృద్ధి సంక్షేమ పథకాలు కెసిఆర్ చేసి చూపించాడని అన్నారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో గులాబీ జెండా ఎగురడం ఖాయమన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు గట్ల కోటేశ్వరరావు, కౌన్సిలర్లు కందుల చంద్రశేఖర్, మేధర లలిత, మామిడి రామారావు, సాధిక్, చింతల నాగేశ్వరరావు, సంపేట ఉపేందర్, కర్ల సుందర్‌బాబు, కాసాని మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

## పట్టణ పద్మశాలి సంఘం నూతన కమిటీ ఎన్నిక



**ప్రజాపక్షం/తిరుమలగిరి:** తిరుమలగిరి పట్టణ పద్మశాలి సంఘం నూతన కమిటీని ఆదివారం ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా చింతకింది మురళి, ఉపాధ్యక్షుడిగా ఏలే అంజయ్య, ప్రధాన కార్యదర్శిగా మహేశ్వరం అభిలాష్, సహాయ కార్యదర్శిగా రచ్చ శ్రీనివాస్, కోశాధికారిగా గజ్జెల ఉపేందర్, కార్యవర్గ సభ్యులుగా రాపోలు సోమనారాయణ, అక్కల రమేష్, తుమ్మ విజయ్, మిర్యాల యాదగిరి, మెతుకు సాయి, వీరస్వామిలను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో మాజీ అధ్యక్షులు ప్రవీణ్ కుమార్, తుమ్మ భిక్షం, మహేశ్వరం వెంకటేశ్వర్లు, వైట్ల మురళి, కోమటి భిక్షపతి, తుమ్మ రాజు పాల్గొన్నారు.



## మల్లిఖార్జున్ యాదవ్ కుటుంబానికి ఎంఎల్ఎ పరామర్శ

**ప్రజాపక్షం/చందంపేట:** చందంపేట మండల పరిధిలోని పాత తెల్దేవరపల్లి గ్రామానికి చెందిన చవ్వ నారాయణ యాదవ్ కుమారుడు చవ్వ మల్లిఖార్జున్‌యాదవ్ మరణించడంతో విషయం తెలుసుకున్న దేవరకొండ ఎంఎల్ఏ నేనావత్ బాలునాయక్ ఆదివారం పాత తెల్దేవరపల్లి గ్రామానికి వెళ్ళి మల్లిఖార్జున్ యాదవ్ పార్థివ దేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ఆయన వెంట మునిసిపల్ చైర్మన్ ఆంలపల్లి నర్సింహా, పార్లమెంట్ కో ఆర్డినేటర్ సిరాజ్ ఖాన్, వెంకటయ్య, మండల పార్టీ అధ్యక్షులు బధ్యనాయక్, మాజీ జెడ్పిటిసి బుజ్జిలచ్చిరాం, అరుణసురేష్‌గౌడ్, మాజీ ఎంపిపిలు సర్వయ్య, గోవింద్, బిక్కు, శకృ, జానియాదవ్, పిఏసిఎస్ చైర్మన్ శ్రీశైలం, మాజీ ఎంపిటిసి మహాలక్ష్మ య్య ఉన్నారు.

## పలువురి కుటుంబాలకు రాజయ్య పరామర్శ



**ప్రజాపక్షం/ రామన్నపేట:** మండలంలోని ఇంద్రపాలనగరం గ్రామానికి చెందిన గర్దాసు యాదగిరి, జిల్లాల సుభద్ర ఇటీవల మృతిచెందారు. ఆదివారం నిర్వహించిన దశదిన కర్మంలో స్టేట్ ఫైనాన్స్ కమీషన్ ఛైర్మన్ సిరిసిల్ల రాజయ్య, ఎమ్మెల్యే వేముల వీరేశంలు హాజరై వారి చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించి కుటుంబసభ్యులను పరామర్శించారు. వారి వెంట పార్టీ మండల అధ్యక్షుడు సిరిగిరెడ్డి మల్లారెడ్డి, మాజీ ఎంపీపీ పూల బాలమణిబాలనర్సయ్య, పూస బాలకిషన్, గంగుల రాజిరెడ్డి, జినుకల ప్రబాకర్, తిమ్మాపురం మహేందర్‌రెడ్డి, గుత్తా నర్సిరెడ్డి, పెద్దగోని వెంకటేష్, మందడి గోపాల్‌రెడ్డి, ఎండి.రేహాన్, గోదాసు పృధ్వీరాజ్, రమేష్, కేస కిరణ్, దాని, అర్జున్ విక్కి, మచ్చేందర్, సందీప్ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీధర్ కుటుంబానికి పరామర్శ

**ప్రజాపక్షం/గుండాల :** యాదాద్రి భువనగిరి జిల్లా గుండాల మండలం సీతారాం పురం గ్రామానికి చెందిన వనమోజు శ్రీధర్ కుమారుడు మనమోజు సందీప్ రోడ్డు ప్రమాదంలో మరణించడం జరిగిన విషయం తెలుసుకొని ఆదివారం ఆలేరు మాజీ ఎంఎల్ఏ గొంగిడి సునిత మహేందర్‌రెడ్డి పరామర్శించారు. ఈ సందర్భంగా సందీప్ చిత్రపటానికి నివాళులర్పించి, వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ సీనియర్ నాయకులు రాములు, నాయకులు, కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.






## హెల్మెట్ తప్పనిసరి

**ప్రజాపక్షం/చింతలపాలెం:** ప్రతి ద్విచక్ర వాహనదారుడు హెల్మెంట్ తప్పని సరిగా ధరించి ప్రయాణం చేయాలని చింతలపాలెం ఎస్ఐ అంతిరెడ్డి కోరారు. ఆదివారం మండల కేంద్రంలో రోడ్డు ప్రమాదాల నివారణకు చర్యలు అనే అంశంపై వాహనదారులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి వాహనదారుడు ముగ్గురు వ్యక్తులు ఒకే బైకుపై ప్రయాణం చేయకూడదని, ప్రయాణం చేసేటప్పుడు నియమ నిబంధనలు పాటించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది, ద్విచక్ర వాహనదారులు పాల్గొన్నారు.

## 'ఏ' సర్టిఫికెట్ పరీక్షలు



**ప్రజాపక్షం/నందికొండ:** స్థానిక మహాత్మ జ్యోతిబా పూలే గురుకుల పాఠశాలలో 18, 19 తేదీలలో సర్టిఫికెట్ ఏ పరీక్షలు నిర్వహించారు.18వ తేదీన నిర్వహించిన పరీక్షలో ఫిజికల్ ఫిట్ నెస్, తుపాకులు వాటికి సంబంధించిన వివరాలు మార్చ్ ఫాస్ట్, వివిధ రకాల ప్రాక్టికల్ పరీక్షలు నిర్వహించగా, 19వ తేదీన వ్రాత పరీక్షలు నిర్వహించారు. ఈ పరీక్షలను 31 ఎన్ బెటాలియన్ కమాండింగ్ ఆఫీసర్ లక్ష్మారెడ్డి పరిశీలించారు. ఈ పరీక్షలకు జవహర్ నవోదయ విద్యాలయ సంస్థ విద్యార్థులు డి ఏవి హై స్కూల్, మహాత్మ జ్యోతి బాపూలే విద్యార్థులు హాజరయ్యారు. పరీక్షల నిర్వహణలో స్థానిక మహాత్మ జ్యోతిబాపూలే బీసీ గురుకుల పాఠశా ల ప్రిన్సిపాల్ రాజశేఖర్, సుబేదార్ చంకూర్ సింగ్, హవల్దార్ బి రాజు, ఏఎన్ఓ ఫణింద్ర, వెంకటేష్, గణేష్ పాల్గొన్నారు.

## సర్వేల్ గురుకుల పూర్వ విద్యార్థుల సంఘం అధ్యక్షుడుగా నరేందర్‌రెడ్డి





**ప్రజాపక్షం/సంస్థాన్ నారాయణపురం:** సర్వేల్ గురుకుల పూర్వ విద్యార్థుల సంఘం అధ్యక్షునిగా బూడిద నరేందర్ రెడ్డి తిరిగి ఎన్నికయ్యారు. ఆదివారం హైదరాబాదులోని ఓ హోటల్ లో పూర్వ విద్యార్థుల సంఘ సమావేశాన్ని ఏర్పాటు చేసి నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. వైస్ ప్రెసిడెంట్‌గా రమణారెడ్డి, ప్రధాన కార్యదర్శిగా సత్యనారాయణ, కోశాధికారిగా పురుషోత్తం, సంయుక్త కార్యదర్శులుగా విజయరావు, మోహన్ రెడ్డిలు ఎన్నికయ్యారు. నూతనంగా ఎన్నికైన అధ్యక్షుడు నరేందర్ రెడ్డి మాట్లాడుతూ సర్వేల్ గురుకుల పాఠశాల విలువను పెంచేలా మరిన్ని కార్యక్రమాలు పూర్వ విద్యార్థుల సంఘం ఆధ్వర్యంలో చేపడతామని తెలిపారు. భవిష్యత్తులో కూడా పూర్వ విద్యార్థులు సర్వేల్ గురుకుల పాఠశాల కీర్తిని చిరకాలం కొనసాగేలా ఇలాగే సహకరించాలని విజ్ఞప్తి చేశారు.

## ఎకరాల వరకు సేద్యానికి యోగ్యంగా లేని భూముల గుర్తింపు



**ప్రజాపక్షం/మర్రిగూడ:** మండలము లో నేటి వరకు 18 గ్రామ పంచాయతీలలో సర్వే నెంబర్ల వారిగా సుమారు వెయ్యి ఎకరాల వరకు సేద్యానికి యోగ్యం గా లేని భూములు గుర్తించామని తాసిల్దార్ శ్రీనివాస్ తెలిపారు.సోమవారం రోజున పూర్తి సమాచారము సేకరించి వివరాలు తెలియజేస్తామన్నారు. ఆదివారం కమ్మగూడ, వెంక పెల్లి, తిరుగండ్లపల్లి, రాజపేట తండా, గ్రామాలలో క్షేత్రస్థాయిలో పరిశీలించారు. కార్యక్రమంలో వ్యవసాయ అధికారి ఎం హేమలత, రెవిన్యూ, వ్యవసాయ శాఖ సిబ్బంది ఉన్నారు.

## నిబంధనలను అతిక్రమిస్తే కఠిన చర్యలు




s**ప్రజాపక్షం/కోదాడరూరల్:** ద్విచక్ర వాహనంపై ముగ్గురు వెళితే ప్రమాదకరమని కోదాడ ట్రాఫిక్ ఎస్ఐ మల్లేష్ అన్నారు. ఆదివారం కోదాడ పట్టణంలో రోడ్డు భద్రత వారోత్సవాల్లో భాగంగా రంగా థియేటర్ చౌరస్తాలో వాహనదారులకు అవగాహన కల్పించారు. ప్రతి వాహనదారుడు వాహనాలు నడిపేటప్పుడు అప్రమత్తంగా ఉండాలని, బైకుపై ముగ్గురు ప్రయాణిస్తే వారిపై కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఓవర్‌టెక్, సెల్‌ఫోన్ మాట్లాడుతూ వాహనం నడిపితే చట్టరిత్య చర్యలు తీసుకుంటామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎస్ఐ వెంకటేశ్వర్లు, హెడ్ కానిస్టేబుల్ సమ్మద్, సిబ్బంది పాల్గొన్నారు.

## పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



**ప్రజాపక్షం/భూదాన్ పోచంపల్లి:** పట్టణ కేంద్రంలోని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలకు చెందిన 2005/06 పదవ తరగతి పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఆదివారం అమోఘంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కర్నాటి కాంప్లెక్స్ కల్యాణ వేదికలో ఏర్పాటు చేసిన సమావేశంలో తమకు విద్య నేర్పిన గురువులను ఘనంగా సన్మానించారు. అనంతరం విద్యార్థులు ఉపాధ్యాయులు గత మధుర జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు. కేక్ కట్ చేసుకుని స్వీట్లు పంచుకొని జ్ఞాపకంగా గ్రూప్ ఫోటోలు దిగారు. ప్రతి మనిషి జీవితంలో బాల్యం చిన్నప్పుడు చదువుకున్న పాఠశాల చెరగని మధుర స్వప్నమని అది అమూల్యమైనదని జీవితంలో ఉన్నత భవిష్యత్తుకు మొదటి మెట్టు అని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల మాజీ ఎంఈఓ సుమతి, సీనియర్ ఉపాధ్యాయురాళ్లు కే సంధ్య రాణి, శ్రీనివాస్ రెడ్డి, శారద, దేవరకొండ అశోక్, ఎండి అలీ షరీఫ్ బాణాల పూర్ణిమాచారి, జ్ఞానేశ్వరి, పూర్వ విద్యార్థులు మానస మహేశ్వరి శ్యామల వరలక్ష్మి స్వప్న లలిత గీత మంగా పారిజాత రమ్య బాలమని శోభానవత భాగ్య స్రవంతి జ్యోతి సరస్వతి తదితరులు పాల్గొన్నారు.

## ప్రారంభానికి నోచుకోని బస్తీ దవాఖాన



**ప్రజాపక్షం/నందికొండ:** గత బిఆర్ఎస్ ప్రభుత్వం మున్సిపాలిటీ అభివృద్ధి పనులలో భాగంగా నందికొండ మున్సిపాలిటీ పరిధిలోని స్థానిక పైలాన్ కాలనీలో 13 లక్షల అరవై వేల రూపాయలతో బస్తీ దవఖానాను పూర్తిగా అభివృద్ధి చేయడం జరిగిందని బిఆర్ఎస్ కౌన్సిలర్ హీరేకార్ రమేష్ జి తెలిపారు. ఇప్పటికి కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చి 13 నెలలు కావస్తున్నా బస్తీ దవఖానా ప్రారంభానికి నోచుకోలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బస్తీ దావఖాన ప్రారంభించాలని తా ము గత సంవత్సరం అక్టోబర్ 7వ తేదిన ఒక వినతి పత్రం అదేవిధంగా డిసెంబర్ 23 వ తేదిన మరో వినతి పత్రాన్ని జిల్లా కలెక్టర్‌కు ఇవ్వడం జరిగిందని అయినా కానీ ఇప్పటివరకు దావఖాన ప్రారంభానికి నోచుకోలేదని అన్నారు. దానికి తోడు దావఖానా లోనూతనంగా అమర్చిన ఫ్యాన్లు, తలుపులు,ఇతర సామాగ్రిని చోరీకి గురైనా ఇంతవరకు మున్సిపాలిటీ అధికారులు, వైద్య ఆరోగ్యశాఖ అధికారులు బస్తీ దహన వైపు కన్నెత్తి చూడక పోవవడం సరి కదా కనీసం చోరీకి గురైన సామాగ్రిపై చర్యలు తీసుకోక పోవడం దారుణమన్నారు. ఆదివారం స్థానిక బిఆర్ఎస్ పార్టీ నాయకులతో కలిసి బస్సి దవఖానాను పరిశీలించామని ఇప్పటికైనా అధికారులు స్పందించి దొంగలపై చట్టపరమైన చర్య తీసుకొని చోరి కి గురైన వస్తువులను తిరిగి స్వాధీనం చేసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ పార్టీ నాయకులు, లక్ష్మణ్ నాయక్, శేఖర చారి,కోట్ల సైదులు, మన్సూరు వీరయ్య పాల్గొన్నారు.



## పోత్నక్ రోజా మృతికి సిపిఐ నాయకుల సంతాపం

**ప్రజాపక్షం/భువనగిరిరూరల్:** కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, పీసీసీ ప్రధాన కార్యదర్శి పోత్నక్ ప్రమోద్ కుమార్ సతీమణి పోత్నక్ రోజా అనారోగ్యంతో మరణించారు. ఈ మెరకు యాదాద్రి భువనగిరి జిల్లా సిపిఐ సమితి సంతాపాన్ని ప్రకటించారు. సిపిఐ జిల్లా కార్యదర్శి గోదా శ్రీరాములు, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ఏశాల అశోక్, మాజీ సర్పంచ్ చేనేత కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు కస్తూరి బిక్షపతి, వారి ఇంటి వద్ద పార్తివదేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో పలువురు నాయకులు పాల్గొన్నారు.

## వాసవి క్లబ్ సేవలను విస్తరించాలి



**ప్రజాపక్షం/నేరేడుచర్ల:** వాసవి క్లబ్ సేవలను మరింతగా విస్తరించాలని వాసవి క్లబ్ అంతర్జాతీయ కార్యదర్శి సూర్యప్రకాష్ అన్నారు. ఆదివారం మండల కేంద్రంలోని సోమప్ప దేవాలయంలో వాసవి క్యాబినెట్ టీం, ఆర్‌సి, ఆర్ఎస్, ఐసిపి, డిఐ, డిపిఓ, డిసి, వాసవి క్లబ్‌ల ప్రమాణ స్వీకారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిరుపేద ప్రజలకు క్లబ్ ఆధ్వర్యంలో సేవలు అందించాలని సూచించారు. సంవత్సరం పాటు నిర్వహించే కార్యక్రమాలను ప్రణాళికలు రూపొందించుకోని ముందుకు సాగాలన్నారు. విద్యాభివృద్ధికి పేద విద్యార్థులను ప్రోత్సహించాలన్నారు. ఈ కార్యక్రమంలో రాచకొండ విజయలక్ష్మి, బిక్కుమళ్ళ కృష్ణ, వంగవీటి గురుమూర్తి, రాచర్ల కమలాకర్, అరుణ కుమారి, శ్రీనివాసరావు, శ్రీలత, లక్ష్మ ణ్ పాల్గొన్నారు.

## అన్నెం రోషమ్మ మృతి బాధాకరం



**ప్రజాపక్షం/కోదాడరూరల్:** అన్నెం రోషమ్మ మృతి బాధకరమని, ఆమె లేని లోటు బిఆర్ఎస్ పార్టీకి తీరనిలోటని కోదాడ బిఆర్ఎస్ నియోజకవర్గ ఇన్‌ఛార్జి, మాజీ ఎంఎల్ఏ బొల్లం మల్లయ్యయాదవ్ అన్నారు. ఆదివారం మండల పరిధిలోని రామలక్ష్మిపురం గ్రామంలో ఇటీవల మృతి చెందిన అన్నెం రోషమ్మ దిశ దనకర్మ కార్యక్రమంలో ఆమె చిత్రపటానికి పూలమాలలువేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరమార్శించి సంతాపం వ్యక్తం చేశారు. ఆయన వెంట మాజీ ఎంపిపి చింతా కవితారెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి శెట్టి సురేష్‌నాయుడు, మండల కోఆప్షన్ సభ్యులు ఉద్దండు, యూత్ అధ్యక్షులు వెంకటరెడ్డి, ఇమ్రాన్ ఖాన్, అంజిరెడ్డి, బోసుబాబు, వంశీ, రమేష్ పాల్గొన్నారు.

## గ్రామ సభలలో లబ్ధిదారుల గుర్తింపు

**ప్రజాపక్షం/మర్రిగూడ:** ఈనెల 21 నుండి 24 వరకు మండలములోని అన్ని గ్రామాలలో గ్రామసభలు నిర్వహించి రైతు భరోసా, ఇందిరమ్మ ఇండ్లు, కొత్త రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసాలో లబ్ధిదారులను ఎంపిక చేయబడుతుందని ఆదివారం మండల ప్రజా పరిషత్ అధికారి మున్నయ్య ఒక ప్రకటనలో తెలిపారు.

# పోత్నక్‌రోజా మృతికి మంత్రి కోమటిరెడ్డి నివాళి





**ప్రజాపక్షం/భువనగిరి:** తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి పోత్నక్ ప్రమోద్ కుమార్ సతీమణి రోజా అనారోగ్యంతో హైదరాబాదులో యశోద ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందింది. ఆదివారం భువనగిరి పట్టణ మీనా నగర్‌లో పోత్నక్ ప్రమోద్ కుమార్ సగృహంలో రోజా భౌతిక దేహానికి తెలంగాణ రాష్ట్ర మంత్రివర్యులు కోమటిరెడ్డి వెంకటరెడ్డి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అలాగే భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి, ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న, బీసీ కమిషన్ మెంబర్లు రాపోలు జయప్రకాష్, బాలలక్ష్మి , ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ నగరికరి ప్రీతం, మాజీ ప్రభుత్వ విప్ ఆలేరు శాసనసభ్యులు గొంగిడి సునీత మహేందర్ రెడ్డి, భువనగిరి పార్లమెంట్ బిఆర్ఎస్ పార్టీ కన్వీనర్ క్యామ మల్లేష్, బోనగిరి మాజీ శాసనసభ్యులు శేఖర్ రెడ్డి, ఆలేరు మాజీ శాసనసభ్యులు బూడిద బిక్షమయ్యాగౌడ్, టిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు చింతల వెంకటేశ్వర్ రెడ్డి, మునిసిపల్ చైర్మన్ పోతంశెట్టి వెంకటేశ్వర్లు, పట్టణ పుర ప్రముఖులు కాంగ్రెస్ నాయకులు కుటుంబ సభ్యులు వేలాది మంది అంతిమయాత్రలో పాల్గొన్నారు.

# రైతు వ్యతిరేక కాంగ్రెస్ సర్కార్‌పై బిఆర్ఎస్ పోరాటం

### నియోజకవర్గ ముఖ్య నాయకులు సమావేశంలో మాజీ ఎంఎల్‌ఏ రవీంద్రకుమార్



**ప్రజాపక్షం/దేవరకొండ:** రుణమాఫీ, రైతు భరోసా ఎగ్గొట్టిన రైతు వ్యతిరేక కాంగ్రెస్ సర్కార్‌పై బిఆర్ఎస్ పార్టీ పోరాటం చేయడం జరుగుతుందని బిఆర్ఎస్ పార్టీ నల్గొండ జిల్లా అధ్యక్షులు,దేవరకొండ మాజీ ఎంఎల్‌ఏ రమావత్ రవీంద్రకుమార్ తెలిపారు. ఆదివారం పట్టణంలో జరిగిన బిఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ ముఖ్య నాయకుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రైతులకు కాంగ్రెస్ ప్రభుత్వం చేసిన మోసాలను ఎండగట్టేందుకు ఈనెల 21న నల్గొండలో రైతుల పక్షాన బిఆర్ఎస్ రైతు మహాధర్నా నిర్వహించడం జరుగుతుందని ఆయన తెలిపారు. రైతు మహాధర్నాకు ముఖ్య అతిథిగా బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ హాజరుకానున్నారని ఆయన తెలిపారు. ఈ ఆత్మీయ భరోసా, రైతు భరోసా, రేషన్ కార్డులు, ఇండ్ల విషయంలో ప్రజలను ఘోరంగా మోసం చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం అని ఆయన అన్నారు. ఆరు గ్యారంటీలు, 420 హామీలను వంద రోజుల్లో పూర్తి చేస్తామని 400 రోజులు పూర్తి అవుతున్నా నేరవేర్చలేదు అని ఆయన అన్నారు. రైతు భరోసా డిసెంబర్ 3 తర్వాత 7500 అని చెప్పి నేటికి ఇవ్వలేదని ఆయన గుర్తు చేశారు. ఎన్నికల ముందే కేసీఆర్ యాసంగి రైతు బంధు ఇద్దామని ప్లాన్ చేస్తే రేవంత్‌రెడ్డి అడ్డుకున్నాడని గుర్తు చేశారు. ప్రజలకు ఇచ్చిన హామీల అమలుపై నిలదీయాలని పార్టీ శ్రేణులను కోరారు. ఆత్మీయ భరోసా పేరు మీద రైతులను ప్రభుత్వం మోసం చేస్తున్నదని తెలిపారు. ఆత్మీయ భరోసా పథకాన్ని కోతలు విధించకుండా అమలు చేయాలని డిమాండ్ చేశారు. అన్ని విభాగాల్లో కేసీఆర్ నాయకత్వంలో రాష్ట్రం అగ్రస్థానంలో నిలిస్తే రేవంత్‌రెడ్డి సర్కార్ ఇప్పుడు రాష్ట్రాన్ని అదమ స్థానానికి దిగజారుస్తున్నారు అని గ్రామ స్థాయి నేతల నుండి మంత్రుల స్థాయి వరకు దోచుకుంటున్నారని అన్నారు. ప్రజల్లో వ్యతిరేకతను పక్కదారి పట్టించేందుకు తప్పుడు కేసులు, తిట్ల దండకం చేస్తున్నారని, ఇంకా రుణమాఫీ 70శాతం మందికి కాలేదని, ఇప్పుడు రైతు భరోసా 30 శాతం ఇచ్చి 70 శాతం మందికి ఎగనామం పెట్టాలని చూస్తున్నారని అన్నారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా కాలయాపన చేస్తున్నారని విమర్శించారు. ఈ సమావేశంలో పిఏసిఎస్ చైర్మన్లు పల్లా ప్రవీణ్‌రెడ్డి, మాధవరం శ్రీనివాస్‌రావు, మండల పార్టీ అధ్యక్షులు టివిఎన్‌రెడ్డి, వల్లపురెడ్డి, వెంకటేశ్వర్‌రావు, చంద్రశేఖర్‌రెడ్డి, లోక్య, ముత్యపురావు, లింగారెడ్డి, రవికుమార్, సాగర్‌రావు, జనార్ధన్‌రావు, శ్రీనివాస్, జంగయ్య, బల్లయ్య, కృష్ణ, శంకర్, లక్ష్మీపతి, ప్రసాద్, లోహిత్‌రెడ్డి, మోహన్‌కృష్ణ, తులసిరాం, యాదగిరి, ఇలియాస్, రవీందర్, కృష్ణారెడ్డి, రాములు, వెంకటయ్య, రవీందర్, మహేందర్, సుధాకర్, సత్యనారాయణ, శ్రీను, అప్రోజ్, ఏసోబు, సత్యం, కృష్ణ పాల్గొన్నారు.



ప్రజాపక్షం/మోటకొండూర్: మోటకొండూర్ మండలంలోని మాటూరులో గత రాత్రి జెన్నె భిక్షపతికి చెందిన 20 గొర్రెలను కుక్కలు దాడి చేసి చంపేశాయి. వంగపల్లి పశువైద్యాధికారి శ్రీకాంత్ పంచనామా నిర్వహించారు. వాటి విలువ సుమారు రూ.2 లక్షల వరకు ఉంటుందని రైతు భిక్షపతి బోరున విలపిస్తూ తనను ప్రభుత్వం ఆదుకోవాలని కోరారు.

## క్రీడలతో కీర్తి ప్రతిష్టలు

**ప్రజాపక్షం/ మిర్యాలగూడ:** క్రీడల వల్ల కీర్తి ప్రతిష్టలు వస్తాయని డీఎస్పీ రాజశేఖర్‌రాజు అన్నారు. ఆదివారం పట్టణంలో ది తెలంగాణ క్రికెట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో తెలంగాణ గోల్డ్ కప్ జిల్లా స్థాయి క్రికెట్ టోర్నమెంట్‌ను డీఎస్పీ రాజశేఖర్‌రాజు ప్రారంభించి మాట్లాడారు. క్రీడల వల్ల యువతకు మంచి భవిష్యత్తు ఉంటుందని, చదువులోపాటు క్రీడల్లో రాణించి ఉన్నత స్థాయికి ఎదగాలని అన్నారు. కార్యక్రమంలో క్రికెట్ కోచ్ కావలి వెంకన్న, బ్యాడ్మింటన్ కోచ్ మారబోయిన రామకృష్ణ, క్లియో మేనేజర్ నేతి రాహుల్, నిర్వాహకులు పోతుల నరేందర్, తీపిరెడ్డి శ్రీకాంత్‌రెడ్డి, కోచ్ రాజు, జవహర్‌నాయక్, ఫణికుమార్, గౌస్ తదితరులు పాల్గొన్నారు.




## రాష్ట్ర స్థాయి పురుషుల కబడ్డీ క్రీడాకారుల ఎంపిక

**ప్రజాపక్షం/నందికొండ:** రాష్ట్ర స్థాయి కబడ్డీ క్రీడాకారుల జట్టును ఈ నెల 22 న గుర్రం పోడ్ మండలం పాల్వాయి గ్రామంలో మద్యాహ్నం 1.00 గంటకు ఎంపిక చేయనున్నట్లు జిల్లా కబడ్డీ అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులు ఆర్.భూలోక రావు,జి.కర్తయ్యలు తెలిపారు. ఆదివారం నాగార్జునసాగర్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ పురుషుల విభాగంలో ఎంపిక కాబడే క్రీడాకారులు 85 కేజీలు, లోపు ఉండాలని ఎంపికైన వారు ఫిబ్రవరి 1 నుండి 4వతేదీ వరకు అదిలాబాదులో జరిగే 71వ అంతర్ జిల్లాల రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలలో పాల్గొననున్నట్లు వారు తెలిపారు. ఎంపిక కోసం వచ్చే క్రీడాకారులు తమతో ఒరిజినల్‌ఆధార్ కార్డును తప్పక తీసుకురావాలని వారన్నారు.

## భూ నిర్వాసితులకు సంక్షేమ పథకాలు ప్రభుత్వం అమలు చేయాలి

**ప్రజాపక్షం/మర్రిగూడ:** మండలములోని చర్లగూడెం రిజర్వాయర్ ప్రాజెక్టు లో భూములు కోల్పోయిన భూ నిర్వాసితులకు ప్రభుత్వము అమలుపరిచే సంక్షేమ పథకాలు వర్తింపజేసి కుటుంబానికి సంవత్సరానికి 12000 రూపాయలు ఇందిరమ్మ ఇండ్లు రేషన్ కార్డులు భూ నిర్వాసితులకు అందవలసిన నష్టపరిహారం యువతి యువకులకు ఉపాధి అవకాశాలు కల్పించి ఆర్థికంగా ఆదుకోవాలని భూ నిర్వాసితుల అధ్యక్షుడు ఎరుకల నిరంజన్ గౌడ్ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

## రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

**ప్రజాపక్షం/మర్రిగూడ:** లోయ పెల్లి గ్రామానికి చెందిన బూడిద రాములు వయస్సు 70, అతనికి చెందిన టూ వీలర్ లో టిఎస్07 అర్‌జె6101 పై లోయపల్లి నుండి వడ్డే పెల్లికి వెళుతుండగా మార్గమధ్యము లో రామ్ రెడ్డి పల్లి మూల మలుపు వద్ద అదుపుతప్పి క్రింద పడిపోయి చనిపోయాడు. అతని కుమారుడు బూడిద ఎల్లయ్య ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేశానని సబ్ ఇన్స్పెక్టర్ ఎం కృష్ణారెడ్డి తెలిపారు.

## రైతుమహా ధర్నా ఏర్పాట్లు పరిశీలన



**ప్రజాపక్షం/ నల్లగొండ టౌన్:** ఈనెల 21 న పట్టణంలోని గడియారం సెంటర్లో నిర్వహించే రైతు మహాధర్నకు.బిఆర్ఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు హాజరుకానున్న సందర్భంగా ఆదివారం గడియారం సెంటర్లో మాజీ శాసనసభ్యులు కంచర్ల భూపాల్ రెడ్డి పార్టీ ముఖ్య నాయకులు,పట్టణ వన్ టౌన్, టూ టౌన్,సిఐ లతో కలిసి రైతు మహా ధర్నా ఏర్పాట్లను పరిశీలించారు, ఈ కార్యక్రమంలో మున్సిపల్ మాజీ చైర్మన్ మందడి సైదిరెడ్డి,పట్టణ పార్టీ అధ్యక్షులు భువనగిరి దేవేందర్,కో ఆప్షన్ సభ్యులు జమాల్ ఖాద్రీ, పేర్ల అశోక్ తదితరులు వెంట ఉన్నారు.

## మావోయిస్టు అగ్రనేత

# బడే చొక్కారావు మృతిపై కొనసాగుతున్న ఉత్కంఠ

**- భౌతికంగా ఉన్నట్లా..? లేనట్లా ?**
**- మృతిపై విడుదలైన లేఖపై వ్యక్తమవుతున్న పలు అనుమానాలు**
**- ఆ లేఖ ఎవరి సృష్టి ?**



**ప్రజాపక్షం/భద్రాచలం :** మావోయిస్టు అగ్రనేత, తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి బడే చొక్కారావు, అలియాస్ దామోదర్ మృతిపై ఇంకా ఉత్కంఠత కొనసాగుతూనే ఉంది. దక్షిణబస్తర్ డివిజన్ కార్యదర్శి గంగా పేరిట శనివారం విడుదలైన లేఖ ఆధారంగా దామోదర్ మృతి చెందినట్లు పెద్ద ఎత్తున ప్రచారం సాగింది. అయితే ఆయన భౌతికంగా ఉన్నాడా ? లేదా ? అనే దానిపై పలు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. తెలంగాణ పోలీసుల్లోనే కాకుండా విప్లవోధ్యమాభిమానులను కూడా ఈ ప్రశ్న తొలుస్తోంది. ఛత్తీస్‌గఢ్ రాష్ట్రంలోని బీజాపూర్ జిల్లా పూజారాకాంకేర్ అడవుల్లో పోలీసులకు, మావోయిస్టులకు మధ్య ఈనెల 16వ తేది గురువారం భీకరోపోరు సాగింది. ఈ ఎన్‌కౌంటర్‌లో 12 మంది మావోయిస్టులు మృతి చెందినట్లు శుక్రవారం ఆ రాష్ట్ర పోలీసులు వివరాలు వెల్లడించారు. ఇంకా ఎక్కువ మందే చనిపోయారని, చాలా మంది గాయాలపాలయ్యారని వారిని మావోయిస్టులు అడవుల్లోనికి ఎత్తుకెళ్లారని ఆ రాష్ట్ర పోలీసులు అంచనా వేస్తున్నారు. ఎదురుకాల్పుల్లో చనిపోయింది 12 మంది కాదు 18 మంది అని మావోయిస్టు పార్టీ పేరిట విడుదలైన లేఖలో ఉంది. ఈ ఎన్‌కౌంటర్‌లో తెలంగాణ రాష్ట్ర కార్యదర్శిగా వ్యవహరిస్తున్న బడే చొక్కారావు అలియాస్ దామోదర్ మృతి చెందారని దక్షిణ బస్తర్ కార్యదర్శి గంగ పేరిట విడుదలైన హిందీ లేఖ చెబుతోంది. ఘటనా స్థలంలో చొక్కారావు ధైర్యసాహసాలతో పోరాడుతూ ఆమరుడైనట్లు ఆ ప్రకటనలో ఉంది. దామోదర్ మృతి పార్టీకి తీరని లోటని లేఖలో స్పష్టం చేశారు. దామోదర్ మృతి చెందాడనే వార్తతో ఆయన స్వగ్రామమైన కాల్వపల్లిలో విషాధఛాయలు అలుముకున్నాయి. కాగా గంగ పేరుతో విడుదలైన లేఖపై అటు ఇంటిలిజెన్సీ పోలీస్ నిఘా వార్గాలు సైతం దీనిపై స్పష్టత ఇవ్వక పోగా, అటు తెలంగాణ రాష్ట్ర పోలీసులు సైతం దామోదర్ మృతి వార్తను ఇంత వరకు ధృవీకరించ లేదు. దీంతో బడే చొక్కారావు అలియాస్ దామోదర్ సజీవంగా ఉన్నట్లా, లేనట్లా అనేదానిపై స్పష్టత లేకపోగా భిన్నకథలు వెలుగులోనికి వస్తున్నాయి. పోలీసుల దృష్టి మళ్లించేందుకే మావోయిస్టు పార్టీ ఈ తరహా ప్రకటన చేసిందా అనే ప్రశ్న తలెత్తుతోంది. పూజారి కాంకేర్‌లో జరిగిన ఎదురుకాల్పుల్లో మోస్ట్ వాంటెడ్ మావోయిస్టు నేత హిడ్మా తప్పించుకున్నట్లు వార్తలు వెలువడ్డాయి. పోలీసుల దృష్టి మరల్చేందుకే ఈ తరహా ప్రకటనలు మావోయిస్టు పార్టీయే చేసిందనే వాదను విశ్లేషకులు కొట్టిపేరేయలేకపోతున్నప్పటికీ మాజీలు మాత్రం మరణ వార్తను ఒకింత విశ్వశిస్తున్నట్లు తెలుస్తోంది. ఎదురు కాల్పుల్లో దామోదర్ మృతి చెంది ఉంటే ఆయన బాడీని సహచరులు ఎత్తుకెళ్లి దహనం చేసి ఉండవచ్చని, లేదంటే గాయాలపాలైన ఆయనను తరలించే క్రమంలో మార్గమధ్యంలో ప్రాణాలు విడిచి ఉండవచ్చని, డెడ్‌బాడీ కనిపించకుండా పోలీసులు కూడా చెప్పలేరని అంటున్నట్లు తెలుస్తోంది. దామోదర్ మృతి పట్ల సిపిఐ మావోయిస్టు తెలంగాణ రాష్ట్ర స్పష్టత ఇస్తే తప్ప ఈ అనుమానాలకు తెరపడే అవకాశం లేదు.

## పోరాటాల ద్వారానే హక్కుల సాధన




**ప్రజాపక్షం/ఖమ్మం :** పోరాటాల ద్వారానే హక్కులు సాధించబడతాయని హక్కుల సాధన కోసం తపాలా ఉద్యోగులు పోరాటాలు చేయాలని గ్రామీణ తపాలా ఉద్యోగుల సంఘం రాష్ట్ర కార్యదర్శి బండి జయరాజు తెలిపారు. తపా లా ఉద్యోగుల సమావేశం ఆదివారం ఖమ్మంలో ఎడ్లపల్లి పట్టాభిరామయ్య అధ్యక్షతన జరిగింది. ఈ సభలో జయరాజు మాట్లాడుతూ తపాలా ఉద్యోగులు కనీస సౌకర్యాలు లేకుండా నిత్యం పనిభారంతో సతమతమవుతూ కాలం వెళ్లదీస్తున్నారని ఆయన తెలిపారు. ఒకప్పుడు గౌరవంగా ఉండే పరిస్థితి నుంచి ఇప్పుడు వెట్టిచాకిరి చేసే పరిస్థితి ఏర్పడిందని జయరాజు తెలిపారు.కొన్ని హక్కులు సాధించామని మరికొన్ని హక్కులు సాధించాల్సి ఉందని జయరాజు తెలిపారు. సమావేశంలో మాజీ అధ్యక్షులు లెనిన్ శ్రీనివాస్ మాట్లాడుతూ అశాస్త్రీయ పని విధానానికి వ్యతిరేకంగా పోరాటాలు అనివార్యమన్నారు. పోరాడేందుకు తపాలా ఉద్యోగులు సిద్ధం కావాలన్నారు. ఈ సమావేశంలో నాయకులు మహ్మద్, రామారావు, వెంకటరెడ్డి, కె. మహేందర్, ఎఎ ఖాన్, బండి ఎల్లారావు, సుభాష్, మౌలాలి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నూతన కమిటీని ఎన్నుకున్నారు. నూతన కమిటీ గౌరవాధ్యక్షులుగా లెనిన్ శ్రీనివాస్, జి. శేషగిరిరావు, పుచ్చకాయల వెంకటేశ్వరరావు, రామారావు, అధ్యక్షులుగా మౌలాలి, కార్యదర్శులుగా ఎండి ఖాజామోహినుద్దీన్, కోశాధికారిగా వి.మహేష్ ఎన్నికయ్యారు.

# ఎస్‌సి వర్గీకరణ కులాల సమస్య కాదు

**-అణగారిన వర్గాలకు రాజ్యాంగ ఫలాలు అందాలి**
**-రౌండ్ టేబుల్ సమావేశంలో వక్తలు**



**ప్రజాపక్షం/ఖమ్మం :** ఎస్సి వర్గీకరణ రెండు కులాల మధ్య సమస్య కాదని పలువురు వక్తలు పేర్కొన్నారు. దీనిని మాల, మాదిగ సమస్యగా చూపి వర్గీకరణను వాయిదా వేయడం కాని రెండు కులాల మధ్య చిచ్చు పెట్టే ప్రయత్నం కాని చేయడం సరైంది కాదన్నారు. జాషువా సాహిత్య వేదిక స్పర్శ సామాజిక అధ్యయన వేదిక బిసి సంఘాల ఐక్య వేదిక తెలంగాణ పీపుల్స్ జేఏసి ఆధ్వర్యంలో ఎస్సి వర్గీకరణ మేధావుల సంఘీభావ సదస్సు ఆదివారం మంచికంటి భవన్‌లో జరిగింది. జాషువా సాహిత్య వేదిక అధ్యక్షులు మువ్వా శ్రీనివాసరావు అధ్యక్షతన జరిగిన సమావేశంలో ప్రముఖ రాజకీయ ఆర్థిక విశ్లేషకులు ఐవి రమణారావు మాట్లాడుతూ ఎస్సి వర్గీకరణను చూపి మాల, మాదిగల మధ్య చిచ్చు పెట్టే ప్రయత్నం చేస్తున్నారని ఆరోపించారు. అట్టగు వర్గాలకు రాజ్యాంగ ఫలాలు దక్కాలన్న బిఆర్ అంబేద్కర్ ఆశయానికి అనుగుణంగా మాదిగలు, మాదిగ ఉప కులాలు రిజర్వేషన్‌ను దక్కించుకునేందుకు వర్గీకరణ అవసరమన్నారు. మాల, మాదిగలు రెండు అణగారిన వర్గాలేనని రమణారావు తెలిపారు. ఎస్సి వర్గీకరణకు సంబంధించి సదస్సులు, సమావేశాలకు పరిమితం కాకుండా ఒక కార్యాచరణ ప్రకటించి లక్ష్య సాధన దిశగా పయనించాలన్నారు. 40 సంవత్సరాల నుండి ఎస్సి వర్గీకరణ కోసం పోరాడుతున్న మంద కృష్ణ మాదిగను అభినందిస్తూ ఆయన పోరాటాలకు సంఘీభావం తెలిపారు. ఈ సదస్సులో ఎంఎల్‌సి తాతా మధు, కాంగ్రెస్ నాయకులు నల్లమల వెంకటేశ్వరరావు, సిపిఐ నాయకులు శింగు నర్సింహారావు, సిపిఎం నాయకులు ఎం. సుబ్బారావు, మాస్‌లైన్ నాయకులు ఆవుల అశోక్, ఎన్డి నాయకులు ఆవునూరి మధు, ఆప్ నాయకులు ఎన్. తిరమల్, వివిధ సంఘాల నాయకులు కోటా రాంబాబు, మనోహర్‌రాజు, నాగమల్లేశ్వరరావు, గురుమూర్తి, శ్రీనివాసరావు, మంద కృష్ణ తదితరులు ప్రసంగించగా మేకల సుగుణారావు, పగిడిపల్లి వెంకటేశ్వర్లు, దేవిరెడ్డి విజయ్, నామ పురుషోత్తం, వెంకటయ్య, సైదులు తదితరులు పాల్గొన్నారు.

## పలు శుభకార్యాలలో :ఎమ్మెల్యే ఆదినారాయణ



**ప్రజాపక్షం/ములకలపల్లి:** ములకలపల్లి మండల పరిధిలోని పలు శుభకార్యాలలో ఎమ్మెల్యే జారే ఆదినారాయణ పాల్గొన్నారు. ఆదివారం కొత్తగంగారంలో కారం వారి వివాహవేడుకకు హాజరై నూతన దంపతులు ప్రవీణ్, నందినిలను ఆశీర్వదించారు. అనంతరం గండిప్రోలు గ్రామంలో ములకలపల్లి మాజీ ఎంపీపీ కుర్సం శాంతమ్మ మనవరాలు అస్మిత నూతన వస్త్రాలంకరణ వేడుకల్లో పాల్గొని చిన్నారిని దీవించారు. అదే విధంగా జగన్నాధపురం గ్రామంలో ఎండి యూసఫ్ కుమార్తె నిఖా వేడుకలలో పాల్గొని శుభ ఆశీస్సులు అందించారు. ఈకార్యక్రమంలో ములకలపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తాండ్ర ప్రభాకర్, మాజీ జెడ్‌పిటిసి బత్తుల అంజి, మాజీ సర్పంచ్ కారం సుధీకర్, అడపా నాగేశ్వరరావు, తిరుపతిరెడ్డి, సురభి రాజేష్, అనుమాల సత్యనారాయణ, పాలకుర్తి రత్న భూషణం, కొమిరాజు శ్రీనివాస్, వేముల రోశయ్య, కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు పాలకుర్తి రవి, ఎన్ఎస్‌యుఐ మండల అధ్యక్షులు గుంటూరు సాయి, అశ్వారావుపేట యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు పాలకుర్తి సుమిత్, ములకలపల్లి కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా కన్వీనర్ సోయం నాగరాజు, గ్రామ నాయకులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# దొందూ దొందే..!

**-అన్ని రాజకీయ పార్టీలు ఒక్కటే..**
**-విస్తుపోతున్న ప్రజలు**



**ప్రజాపక్షం/మణుగూరు రూరల్:** చట్టం, ధర్మం, న్యాయం పట్ల మాకు గౌరవం నమ్మకం ఉంది అంటూనే కోట్లు వెనకేసుకున్న కొందరు నేతలు అదే డబ్బుతో వాటిని శాసిస్తున్నారనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. మస్తు డబ్బుంది, మరో వైపు పలుకుబడి ఉంది.. ఇంకేం అనే అహం నిలువునా పేరుకుపోయి ఉంది. కో అంటే కోటి మంది నిమిషాల్లో ముందుంటారన్న గర్వం వాళ్లలో రాజకీయ దర్పాన్ని తొలగించ లేదు. అందుకే ప్రజల్ని తప్పుదోవ పట్టించేందుకు నాయకులు పలు సందర్భాల్లో ప్రజల ముందు ఒకరిపై ఒకరు బురద జల్లుకోవడం చూస్తుంటాం. అధికార దాహంతో వేల కోట్లు వెనకేసుకోవడం తప్ప ఎవ్వరూ ప్రజా సంక్షేమం కోసం చేసిందేమీ లేదు. ఈ నేపథ్యంలో ఒకాయన అంటాడు.. రెండు పార్టీలు ఒక్కటేనని, మరొకాయన అంటాడు మీరిద్దరూ ఒక్కటేనని, ఇంకొకాయన అంటాడు మీరంతా దొందూ దొందేనని ఇలా మూడు పార్టీల నేతలు ఎవరికి వారు నిందారోపణలు చేసుకుంటారు. మధ్యలో ప్రజలు వినే వాళ్ళు పిచ్చోళ్ళు వీళ్ల దృష్టిలో.. ఇంతకీ ప్రజలకు చేశారంటే అదీ లేదు. ఏడాదిలో లక్ష ఉద్యోగాలు ఇస్తాం అని హామీ ఇచ్చిఅధికారంలోకి వచ్చాక ఆ మాటే ఎత్తరు. కనీసం ఆ పార్టీ ప్రజాప్రతినిధులు, నేతలు కూడా ఎక్కడా ప్రస్తావించరు. మేం అధికారంలోకి వస్తే ఇన్ని గ్యారెంటీలు అమలు చేస్తామని ఎన్నికల్లో పార్టీ మేనిఫెస్టోలో పేర్కొంటుంది. అంతే ఇంకో పార్టీ ప్రజలకు అరచేతిలో వైకుంఠం చూబెడుతుంది. ఇలా ప్రభుత్వాలు ప్రవేశ పెట్టిన సంక్షేమ పథకాలు సామాన్య ప్రజలకు చేరువైన దాఖలాలు లేవనే చెప్పాలి. అయినా వందల, వేల కోట్లు దోచుకున్న వాళ్ళు ప్రజా క్షేత్రంలో తమ రాజకీయ దర్పాన్ని ప్రదర్శిస్తూనే ఉన్నారు. ఇటువంటి నేతలపై తరచూ ఆరోపణలు, విమర్శలు చేసుకోవడం తప్ప వాళ్లపై ఎటువంటి చర్యలు తీసుకోవడం లేదు. మింగిన కోట్లాది సొమ్మును రికవరి ఎప్పుడు చేస్తారు..? రాష్ట్ర ఆర్థిక పరిస్థితి వల్ల ముందు ముందు ఎలా ఉంటుందో వేచి చడాల్సిందే.?

## సీతారాములుకు సిపిఐ నివాళి



**ప్రజాపక్షం/పాల్వంచ:** తోగ్గూడెం గ్రామ పంచాయితీ మాజీ సర్పంచ్ బాదావత్ శాంతి తండ్రి కేలోత్ సీతారాములు అనారోగ్యంతో మృతి చెందారు. వారి మృతి వార్త తెలుసుకొని సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు ముత్యాల విశ్వనాథం వారి స్వగృహానికి వెళ్లి సీతారాములు భౌతికాయంపై పూలమాల వేసి శ్రద్ధాంజలి ఘటించి వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి సంతాపం తెలిపారు. వారిలో పాటు నివాళులర్పించిన వారిలో సిపిఐ మండల కార్యదర్శి వీసంశెట్టి పూర్ణచంద్రరావు, రైతు సంఘం నాయకులు కోటి నాగేశ్వరరావు, సిపిఐ మండల నాయకులు జర్పుల మోహన్, సిపిఐ శాఖ కార్యదర్శి బాదావత్ శ్రీను, రైతు సంఘం శాఖ అధ్యక్షులు జరుపల బాలకృష్ణ, భాస్కర్, నాంచార్, రాజు, తదితరులు ఉన్నారు.